క్లుప్తంగా

రజకులకు ఉపాధి కల్పించాలి

వీణవంక: రజక యువకులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ కోరారు. మామిడాలపల్లి గ్రామంలో మాట్లాడారు. రజక వృత్తి చేయలేక అప్పులపాలవుతున్నామని, కొన్ని సామాజిక కులాలకే ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రజకులను విస్మరిస్తున్నారని ఆరోపించారు. వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లో రజకులకు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని, రజక కార్పొరేషన్ ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛ భారత్ సృష్టికర్త గార్గేబాబా జయంతి ఆదివారం ఉందని, అన్ని రజక సంఘాలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పూసాల శ్రీకాంత్, అశ్విన్, నవీన్, రమేశ్ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జమ్మికుంట: పట్టణంలో మాదిగ హక్కుల దండోరా పోస్టర్‌ను జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈనెల 27, 28ల్లో నాగార్జునసాగర్‌లో నిర్వహించే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి దొడ్డె రాజేంద్రప్రసాద్, మోతే స్వామి, దొడ్డె శ్రీకాంత్, అంజి, స్వామిదాస్, ఇమ్మడి రాజు, కొంరయ్య, శ్రీనివాస్, లింగయ్య, చంద్రయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

చొప్పదండి: ఆర్నకొండలో లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. సదిశ ఫౌండేషన్ ప్రెసిడెంట్ గజ్జెల ప్రవీణ్, ట్రెజరర్ ధ్యావ సీవన్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామాల మధ్య పోటీలు నిర్వహిస్తున్నామని, 20 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. తొలిరోజు ఖమ్మర్‌ఖాన్‌పేట, సర్వారెడ్డిపల్లి తలపడ్డాయి. ఎడవెల్లి ఆనందరెడ్డి, ఆర్గనైజర్లు అశోక్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, అంజి, మధు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ముజాహిద్ హుస్సేన్

హుజూరాబాద్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతికి డివిజన్ మసీద్, ఖబ్రస్థాన్ మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ వినతిపత్రం సమర్పించారు. రంజాన్ పండుగ సందర్భంగా మసీద్, ఖబ్రస్థాన్లలో మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



వెంకటేశంకు చెక్కు అందిస్తున్న నాయకులు

గన్నేరువరం: మైలారం గ్రామానికి చెందిన గువ్వ వెంకటేశంకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.24,500 చెక్కు మంజూరు కాగా.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆ చెక్కును శనివారం అతడికి కాంగ్రెస్ నాయకులు అందజేశారు. దుడ్డు మల్లేశం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మైసంపల్లి తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్ వోడ్నాల నర్సయ్య, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు విలాసాగరం కోటి, విలాసాగరం లక్ష్మయ్య, రవి పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



మానకొండూర్: మానకొండూర్‌లోని చాణక్య ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం స్థానిక సుప్రీం ఫంక్షన్ హాల్‌లో పాఠశాల కరస్పాండెంట్ అడెపు రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు అలరించాయి. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, రంగు శ్రీనివాస్, వేణు, గోశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

వంద శాతం పన్నుల వసూలే లక్ష్యం



జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని వ్యాపార, వాణిజ్య, ఎడ్యుకేషన్, గృహాల పన్నుల వసూలు వంద శాతం లక్ష్యంగా పని చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ అన్నారు. శనివారం పట్టణంలో పలు విద్యాసంస్థల్లో భారీ మొత్తంగా ఉన్న పన్నుల వసూలు ప్రత్యేక పరిశీలన చేసి వసూలు చేశారు. ఇప్పటివరకు 85.63 శాతం వసూలు చేశామన్నారు. మేనేజర్ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, టీపీఎస్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమం పరిశీలన



జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లిలోని స్పందన సేవాసంస్థ అనాథ ఆశ్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారి(డీడబ్ల్యూవో) సబిత, సీడబ్ల్యూసీ కమిటీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. ఆశ్రమంలో ఉన్న పిల్లల వివరాలు, నివాసం వసతులు, రోజువారీ ఆహారం అందించే వివరాలు, అనుమతులను పరిశీలించారు. డీడబ్ల్యూవో సబిత మాట్లాడుతూ.. లైసెన్స్ కలిగి ఉండాలని, నిబంధనలు పాటించాలన్నారు. కలింగ శేఖర్, విజయ్, పర్వీన్, శాంత, రమేశ్, రమేశ్, గోపరాజు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



హుజూరాబాద్: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు శనివారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు కంటి సమస్యలు లేకుండా ఉండేందుకు కంటి వెలుగు కింద ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు తెలిపారు. డాక్టర్ మాలతి, డాక్టర్ మొగిలి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఈసారైనా మరమ్మతుకు మోక్షం కలిగేనా..?



మానకొండూర్‌లోని సమీకృత హాస్టల్ భవనం



హాస్టల్లో పాడైన మరుగుదొడ్లు

- జీసీ హాస్టళ్లో సమస్యల తిష్ట
- పాడైన మరుగుదొడ్లు, బాత్‌రూంలు
- ఏళ్లుగా పరిష్కారం కాని వైనం

మానకొండూర్: మండల కేంద్రంలోని బాలుర సమీకృత హాస్టల్లో సమస్యలు తిష్ట వేశాయి. అనేక సంవత్సరాలుగా హాస్టల్లోని సమస్యలను హాస్టల్ అధికారులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా.. మరమ్మతుకు నిధులు మంజూరు కావడం లేదు. దీంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్న చందంగా మారాయి. హాస్టల్లోని సమస్యలు పరిష్కారం కాకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిసారి హాస్టల్ అధికారులు మరమ్మతు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈసారి కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడంతో.. మరమ్మతు పనులకు ఈసారైనా నిధులు మంజూరవుతాయని హాస్టల్ అధికారులు, విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలివి..

మండల కేంద్రంలోని బీసీ సమీకృత హాస్టల్లో 121 మంది విద్యార్థులున్నారు. హాస్టల్లో ఉన్న 20 బాత్ రూములు, 20 మరుగుదొడ్లలో సగం వరకు పాడైపోయాయి. మరుగుదొడ్లు, బాత్‌రూం గదులకు తాళాలు వేసి ఖాళీగా ఉంచారు. మరుగుదొడ్ల కుండీలు పగిలి అధ్వానంగా మారాయి. పాడైపోయిన బాత్‌రూములు, మరుగుదొడ్లు కాకుండా మిగిలిన చాలీచాలని బాత్ రూములు, మరుగుదొడ్లనే విద్యార్థులు వినియోగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. పైపులైన్లు కూడా పగిలిపోయాయి. విద్యార్థులుండే గదుల కిటికీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కిటికీలకు దోమతెరలు లేక దోమలు హాస్టల్లోకి వస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. ట్యూబ్ లైట్లు సరిగా వెలగడం లేదు. కోతుల బెడదతో విద్యార్థులు భయంభయంగా గడుపుతున్నారు. విరిగిపోయిన దర్వాజాలు, కిటికీలు, బాత్‌రూంలు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాటు, 2వేల లీటర్ల నీటి ట్యాంకు, సెప్టిక్ ట్యాంకు వంటి సమస్యలను సంవత్సరం నుంచి హాస్టల్ అధికారులు ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తున్నా.. సమస్యలు పరిష్కారం కాలేదు. ఇవే సమస్యలను ఇటీవల స్పెషల్ ఆఫీసర్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారని, ఇప్పుడైనా నిధులు మంజూరై మరమ్మతు పనులు కొనసాగుతాయని హాస్టల్ అధికారులు భావిస్తున్నారు.

చాలా సమస్యలున్నాయి

హాస్టల్లో చాలా సమస్యలున్నాయి. బాత్‌రూంలు, మరుగుదొడ్లు పాడైపోయాయి. సగం బాత్ రూములు, మరుగుదొడ్లనే వాడుకుంటున్నారు. పైపులైన్లు పాడైయ్యాయి. ట్యూబ్ లైట్లు, కిటికీలకు దోమతెరలు, సెప్టిక్ ట్యాంకు మరమ్మతు పనులున్నాయని ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరైతే మరమ్మతు పనులు ముందుకు సాగుతాయి.

– రాజ్‌మహ్మద్, హాస్టల్ వార్డెన్

మత్స్య గిరీంద్రస్వామి జాతర ఆదాయం రూ.13లక్షలు



హుండీలు లెక్కిస్తున్న సేవాసమితి మహిళా సభ్యులు

శంకరపట్నం: కొత్తగట్టు మత్స్య గిరీంద్రస్వామి జాతర ఆదాయం రూ.13,18,872 వచ్చినట్లు ఆలయ చైర్మన్ మల్లారెడ్డి తెలిపారు. ఈనెల 4 నుంచి 19 వరకు మత్స్య గిరీంద్రస్వామి బ్రహ్మోత్సవాలు జరిగాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీల్లో భక్తులు కానుకలు వేయగా.. మహిళా సేవాసమితి సభ్యులు శనివారం ఆలయం ప్రాంగణంలో హుండీలను లెక్కించారు. హుండీ ఆదాయం రూ.4,23,241 వచ్చినట్లు పేర్కొన్నారు. వేలం ద్వారా రూ.6,53,000, టికెట్ల ఆదాయం రూ.2,42,631, మిశ్రమ బంగారం 8 గ్రాములు, మిశ్రమ వెండి 290 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈవో సుధాకర్, అర్చకులు శేషం మురళీధరాచార్యులు, మాధవాచార్యులు, ధర్మకర్తలు ప్రభాకర్, కొంగరావు, కుమారస్వామి, అయిలయ్య, తిరుపతి, నీలమ్మ, సిబ్బంది తిరుపతి, అనిల్, నారాయణరెడ్డి, పాల్గొన్నారు. విజేందర్‌రెడ్డి, భద్రమ్మ, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలి



సీఎంకు పోస్ట్‌కార్డులు పంపుతున్న నాయకులు

ఇల్లందకుంట: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో మండల పోస్ట్ కార్యాలయం వద్ద పోస్ట్‌కార్డు ఉద్యమ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఉద్యమకారులు తమ హామీలు నెరవేర్చాలని ముఖ్యమంత్రికి 100 పోస్ట్‌కార్డులు పంపారు. టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల్లో ఉద్యమాలకు స్థానం కల్పించి గౌరవించిందని, కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి 25వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన అవసరముందని పోస్ట్‌కార్డు ఉద్యమం ద్వారా గుర్తు చేస్తున్నామన్నారు. రాష్ట్ర యువజన విభాగం కో–కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, మండల అధ్యక్షుడు రావుల రాజబాబు, నాయకులు రమేశ్‌రెడ్డి, పెద్ది కుమార్, వీరారెడ్డి, రాజీరు, సమ్మయ్య, రాజేందర్, రాజయ్య, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, భిక్షపతి, శివ, దిలీప్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

విద్యానగర్(కరీంనగర్): మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్‌లోని లయన్స్ క్లబ్ హాల్‌లో మార్చి 1, 2 తేదీల్లో జరిగే ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల పోస్టర్లను శనివారం కరీంనగర్‌లో ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్, కౌన్సిల్ సభ్యులు మహేందర్ ఆవిష్కరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కార్యవర్గ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచల మురళి, నాయకులు వెంకటేశ్, రాజు, అరవింద్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురిపై కేసు

జమ్మికుంట: నకిలీ పత్రాలతో వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ రవి తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన బాసాని విక్రమ్‌ప్రితమ్ రెడ్డి తండ్రి బాలశౌర్యరెడ్డికి జమ్మికుంటలో ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. 2024లో బాలశౌర్యరెడ్డి చనిపోయాడు. ఈక్రమంలో బాలశౌర్యరెడ్డి సవతి తల్లి బాసాని మేరీ, కుమార్తెలు, వారి భర్తలు నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సిఐ వరంగంటి రవి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

రామడుగు: కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారిలో రామడుగు మండలం వెదిర గ్రామ శివారులోని దత్తాత్రేయ గుడి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు గాయాలపాలయ్యారు. స్థానికుల వివరాల ప్రకారం.. జగిత్యాల వైపు నుంచి టీఎస్02ఈడబ్ల్యూ0566 నంబర్ గల బైక్‌పై ఇరువురు వ్యక్తులు వెళ్తుండగా.. కరీంనగర్ వైపు నుంచి వస్తున్న టీఎస్07ఈజీ9783 నంబర్ గల కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. బైక్‌పై ఉన్నవారిలో ఒకరి కాలు విరగగా, మరొకరి తలకు గాయాలయ్యాయి. కారులో వెళ్తున్న నలుగురు వ్యక్తులు సైతం గాయాలపాలయ్యారు. వెంటనే 108కి సమాచారమిచ్చిన గ్రామస్తులు ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి శనివారం తెలిపారు. గండ్రపల్లి గ్రామానికి చెందిన వీరమనేని శ్రీనివాస్‌రావు, వీరమనేని శ్రీధర్‌రావు అక్రమంగా ఎలాంటి అనుమతుల్లేకుండా ఇసుక తరలిస్తున్నారని, ట్రాక్టర్లను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి



నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ కార్పొరేషన్: దేశ తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా శనివారం నగరంలోని డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఆరెపల్లి మోహన్, ఎండీ.తాజ్ తదితరులు పాల్గొన్నారు.



చిగురుమామిడి: ముదిమానిక్యం గ్రామంలో మిషన్ భగీరథ మంచినీరు ట్యాంకు నిండి వృథాగా పోతోంది. సకాలంలో తాగు నీరు సరఫరా చేయకపోవడమే గాక వచ్చిన నీటిని సక్రమంగా వినియోగించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ట్యాంకు నిండి వారంలో మూడుసార్లు వృథాగా పోతున్నా సంబంధిత పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ సమస్యలపై పలుమార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని వాపోతున్నారు. పంపు డ్రైవర్లను అప్రమత్తం చేయాల్సిన కార్యదర్శి స్పందించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
పంచాయతీ కార్యదర్శి, మౌనిక, ఫోన్ నంబర్: 8247817838

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

అటెన్షన్ ప్లీజ్



ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

మానకొండూర్: అన్నారం గ్రామంలో రహదారి వెంట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. ఏళ్లుగా ఈ సమస్య ఉన్నా.. అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మానకొండూర్ నుంచి జమ్మికుంట వరకు డబుల్ రోడ్డు మంజూరై తారు రోడ్డు పనులు కూడా పూర్తయ్యాయి. డబుల్ రోడ్డు పనుల్లో భాగంగా ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడి నుంచి ఆర్అండ్‌బీ అధికారులు తరలించాల్సి ఉంది. అక్కడక్కడ కల్వర్టులు పనులు మాత్రం మిగిలి ఉన్నాయి. అన్నారం గ్రామంలోని అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫార్మర్ దారి వెంట దారికి రెండు ఫీట్ల ఎత్తులోనే ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదాలు జరగకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేసి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. అవేమి పట్టించుకోలేదు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చాలా ఎత్తులో ఉన్నా ప్రమాదాలు జరుగుతున్న ఈ తరుణంలో రహదారికి రెండు ఫీట్ల ఎత్తులోనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల విద్యుత్ అధికారులు మాత్రం ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు తెలిపారు. మంజూరు వస్తేనే తొలగించాల్సి ఉంది.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

జమ్మికుంట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి ఓటేయాలని కోరారు. నరిగె సుమన్, పొనగంటి రవి, రాజకొమురయ్య, పొనగంటి కుమార్, బిట్ల మోహన్, దేవేంద్రచారి, అజయ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యుడు రియాజ్‌ను మహిళా కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానించారు. పుష్పలత, సుశీల, లంకదాసరి లావణ్య, కుల రాధ, మల్లీశ్వరి, కరీమా తదితరులు పాల్గొన్నారు.
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం తుమ్మన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మిడిదొడ్డి రాజు, మిడిదొడ్డి శ్రీనివాస్ ఉన్నారు.

చొప్పదండి: పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. పార్టీ శ్రేణులతో కలిసి శనివారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు నిజానపురం చందు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మన్నెంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మేడి అంజయ్య ప్రచారం నిర్వహించారు. తూముల శ్రీనివాస్, చక్రం అంజన్న, సుదగోని శ్రీనివాస్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి పట్టభద్రులు మద్దతివ్వాలని బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం గన్నేరువరంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

హరికృష్ణకు మద్దతుగా..

కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్–మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గునుకులకొండాపూర్‌లో శనివారం ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులు వడ్లకొండ శ్రీనివాస్‌గౌడ్, న్యాలపట్ల శంకర్‌గౌడ్, న్యాలపట్ల ఎల్లయ్యగౌడ్, కొర్వి విజయ్, శారద పాల్గొన్నారు.